మంత్రి కెటిఆర్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్

ఎమ్మెల్యేతో కెటిఆర్‌ను కలిసిన రాజుగౌడ్

తాండూరు టౌన్ సెప్టెంబర్13,ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన రాజు గౌడ్ మంగళవారం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో కలిసి ప్రగతి భవన్‌లో మంత్రి కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పదవి బాధ్యతలు అప్పగించినందుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

ఓవర్ లోడ్...

రోడ్స్ డ్యామేజ్

-నిద్రావస్థలో ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ !

అధికబరువు టిప్పర్.

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లాలో ఓవర్‌లోడ్ రవాణా వాహనాల జోరు పెరిగింది. కెపాసిటీకి మించి బరువుతో దర్జాగా సరకు రవాణా చేస్తున్నారు. నిబంధనల ప్రకారం వాహనాల బరువు కన్నా అధికంగా తరలిస్తే రవాణాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలి. కానీ జిల్లాలో ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ నిద్రావస్తలో ఉందని విమర్శలు వస్తున్నాయి. కిందిస్థాయి అధికారి నుంచి ఉన్నతాధికారి వరకు ఎవరూ పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఓవర్‌లోడ్ వాహనాల వల్ల రోడ్లు దుస్థితికి చేరుకుంటున్నాయి. అసలే జిల్లాలో రోడ్ల పరిస్థితి అంతంత మాత్రమే. ఈ మధ్యనే అక్కడక్కడ కొత్త రోడ్లు నిర్మిస్తున్నారు. కానీ ఈ అధిక బరువు వాహనాల వల్ల వేసి మూన్నాళ్లకే రోడ్లు గుంతలు పడుతున్నాయి. తాండూరు, వికారాబాద్ నుంచి రోజూ సున్నపురాయి, సిమెంట్, కంకర, ఎర్రమట్టి, సుద్ధ తదితర ఖనిజాలు ఇతర ప్రాంతాలకు రవాణా అవుతున్నాయి. వీటిలో 80 శాతం వాహనాలు నిబంధనలను పాటించడం లేదు. లోకల్ లారీలు, ట్రక్కులు, టిప్పర్లు ఏనాడూ నిబంధనలు పాటించడం లేదు. 20 టన్నుల కెపాసిటీ గల వాహనాల్లో 25 టన్నుల మేరకు ఖనిజాలు తరలిస్తున్నారు. 25 టన్నుల సామర్థ్యం గల వాహనాల్లో 28, 30 టన్నుల వరకు లోడ్ వేస్తున్నారు. ఈ అధిక బరువు వాహనాలు తరచూ అదుపు తప్పి పడిపోతున్నాయి. రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్నారు. జిల్లాలో ప్రతియేటా అధిక బరువు వాహనాల ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాలలో పదుల సంఖ్యలో మరణాలు సంభవించినట్లు ఓ అంచనా. ఒకవైపు రోడ్లను ధ్వంసం చేయడమే కాకుండా రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను తీస్తున్నాయి. రాత్రిపూట ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఇటీవల తాండూరు, వికారాబాద్, కొడంగల్, పరిగి నియోజకవర్గాలలో పలుచోట్ల రోడ్ల పనులు చేపడుతున్నారు. తాండూరు నుంచి మహబూబ్‌నగర్, తట్టేపల్లి నుంచి జినుగుర్తి వరకు వేస్తున్న రహదారులపై ఎక్కువగా అధిక బరువు వాహనాలు రవాణా చేస్తున్నారు. ఈ ప్రాంతాలలో కొద్ది రోజుల్లోనే రోడ్లు దెబ్బతింటాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దేముల్ మండలం తట్టేపల్లి నుంచి జినుగుర్తి మీదుగా సిమెంట్ కర్మాగారాలకు ఎర్రమట్టి తరలించే వాహనాలను నియంత్రించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మూన్నాళ్ల ముచ్చటగా మారిన రోడ్ల మరమ్మతుకు సదరు సిమెంట్ ఫ్యాక్టరీల నుంచి దమ్మిడి పైసా సమకూరడం లేదని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అంటున్నారు. కర్మాగారం ఉన్న ప్రాంతాలను విస్మరిస్తున్న సదరు యాజమాన్యాలు తమ గ్రామాల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని వాపోతున్నారు. జిల్లాలో రవాణాశాఖ తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేవనే చెబుతున్నారు. మైనింగ్, పోలీసు చెక్‌పోస్టులు ఉన్నా రవాణాశాఖ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయలేకపోయారు. కర్నాటక సరిహద్దు గ్రామాల వద్ద ఆర్టీఏ చెక్‌పోస్టు ఏర్పాటు చేసి అధిక బరువు వాహనాలను అరికట్టాలని సూచిస్తున్నారు. పైగా రోడ్డు ట్యాక్స్, పర్మిట్లు లేని వాహనాల రవాణా జోరుగా సాగుతోంది.

కంపుకొడుతున్న ఊర చెరువు

-చెరువును డంపింగ్ యార్డుగా మారుస్తున్న వైనం
-పట్టించుకోని అధికారులు

చెత్త కుప్పగా మారిన దృశ్యం

మహేశ్వరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని ఊర చెరువును డంపింగ్ యార్డుగా మారుస్తున్నా సంబంధిత అధికారులు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ చెరువు కట్ట పరిసర ప్రాంతాలన్ని చెత్తచెదారం వ్యర్థ పదార్థాలతో నిండిపోతూ దుర్గాంధంగా మరి చుట్టుపక్క బస్తీవాసులకు ఇబ్బందిగా మారుతున్న స్థానికంగా ఇక్కడి బస్తీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డు సభ్యులు స్పందించకపోవడంతో ఈ చెరువు పూర్తిగా మురికి కుంపగా మారుతుందని స్థానికులు వాపోతున్నారు. సంవత్సరం క్రితం ఎస్సీ,బీసీ వాడలకు చెందిన ప్రజలు, స్థానిక ఎంపీపీ కె.రఘుమారెడ్డితో పాటు ఎంపీడీవో, తహసీల్దార్లకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును అందుకున్న పాలకులు, అధికారులు ఈ చెరువును సందర్శించి పరిశీలించిన పాపాన పోలేదని ఎస్సీ బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువులో చికెన్ షాప్‌లు, మాంసం దుకాణాలు, చేపలు విక్రయాలు చేసే వ్యాపారస్థులు ఈ వ్యర్థ పదార్థాలను సంచుల్లో తీసుకెళ్లి చెరువు కట్ట శివారుల్లో వేయడం వల్ల అక్కడ కుక్కలు రావడంతో చెత్త చెదారానికి రోడ్డుపైకి వేయడంతో దుర్వాసనాలు రావడంతో ప్రయాణికులు, కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం కట్టాపై ఒక నిమిషకూడా నిలబడే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో గ్రామపంచాయతీ అధికారులు ఈ చెరువు కట్టాపై వేసిన చెత్తా చెదారాన్ని తొలగించినప్పటికి గ్రామపంచాయతీల్లో కొంతమంది వ్యాపారస్థులు, మరికొంత మంది బస్తీవాసులు తరచుగా ఆటోలు, ట్రాక్టర్లు, రిక్షాలతో వ్యర్థపదార్థాలను చెరువులో వేయడం వల్ల డంపింగ్ యార్డుగా మారిందని ఈ విషయంలో అక్కడి నుంచి గెలిచిన వార్డు సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని ఎస్సీ బస్తీ వాసులు డిమాండ్ చేశారు. స్థానికంగా పాలకులు, ప్రభుత్వ అధికారులు ఈ చెరువు సందర్శించి సత్వార చర్యలు చేపట్టాలని ఈ చెరువు పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం వేయకుండా నిషేదిత బోర్డులు ఏర్పాటు చేసి చెరువులో వ్యర్థపదార్థాలు వేసే వారిపై గ్రామపంచాయతీ చట్ట ప్రకారం చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి జరిమానాలు వేయాలని డిమాండ్ చేశారు. గతంలో అంబేద్కర్ సంఘం సభ్యులు కూడా ప్రభుత్వం దృష్టికి తెచ్చిన అధికారుల్లో ఉలుకుపలుకు లేదన్నారు. ఇకనైన అధికారులు ఊర చెరువుల్లో చెత్తాచెదారం వేయకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో నియంత పాలన

-సస్పెండ్లతో భారతీయ జనతా పార్టీని అడ్డుకోలేరు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సస్పెన్షన్‌పై బొక్క నర్సింహ్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఈటల రాజేందర్ అన్నదాంట్లో తప్పేముంది అంటూ ప్రశ్నించారు. స్పీకర్ నిజంగానే టీఆర్ఎస్ చెప్పినట్లుగా చేసే మరమనిషిలా వ్యవహరిస్తున్నారనంటూ ఆరోపించారు. నిండు సభలో సీఎం కేసీఆర్ ప్రధాని నరేంద్రమోడీని ఫాసిస్ట్ అనలేదా... ప్రధాని అంతటి స్థాయిగల వ్యక్తిని ఫాసిస్ట్ అంటే తప్పుగా అనిపించలేదా దానిపై స్పీకర్ ఎందుకు స్పందించలేదు... ప్రధానిని ఫాసిస్ట్ అంటే తప్పుగా అనిపించనప్పుడు ఈటల స్పీకర్‌ను మరమనిషి అంటే తప్పు వచ్చిందా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని దూషించటానికి టీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లుగా ఉందని,ప్రతి విషయంలోనే కేంద్ర ప్రభుత్వాన్ని టిట్టడానికే అన్నట్లుగా చేస్తున్నారని కేంద్రంపై చేసే విమర్శలకు బీజేపీ ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వటానికి యత్నిస్తే కనీసం సభలో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. ఇదే టీఆర్ఎస్ పరిపాలన నా.... ఈటలను సభ నుంచి సస్పెండ్ చేయటం అన్యాయమని దీనిపై ప్రజల్లోకి వెళ్లి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎండుగడుతుందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌ను ప్రజలు సస్పెండ్ చేయడం ఖయమన్నారు.

తెగిపడ్డ కరెంట్ తీగలు

-మూడు గేదెల మృతి

-విద్యుత్ అధికారుల నిరక్ష్యమే కారణం: ఎంపిపి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త: కరెంట్ తీగలు తెగిపడి మూడు పాడిగేదెలు మృత్యువాతపడిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఘణాపూర్ అనుబంధ గ్రామం ఫకీర్‌టెక్యా సమీపంలోని ఖాళీ స్థలంలో విద్యుత్ తీగలు తెగిపడి ఉండగా అటుగా గడ్డి మేసుకుంటూ వెళ్లిన మూడు బర్రెలకు తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాయి. ఫకీర్‌టెక్యాకు మాలవత్ సుగుణకు చెందిన మూడు గేదెలు చనిపోవడంతో ఆమె బోరున విలపించింది. చెట్ల కొమ్మలకు కరెంట్ తీగలు అల్లుకోవడంతో రాపిడి జరిగి తెగిపోగ ఎవరూ గమనించకపోవడంతో గెదేలు కరెంట్ కాటుకు బలయ్యాయి. స్థానియకులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఘట్‌కేసర్ విద్యుత్ ఏడిఈ శ్రీనివాసులురెడ్డి, ఏఇ సతీష్‌కుమార్, ఎస్ఐ శివకృష్ణలు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. విద్యుత్ అధికారులకు తీగలు సరి చేయాలని పలుసార్లు చెప్పినా పట్టించుకోలేదని గతంలో కూడా గెదె మృతిచెందిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పాడిగెదేలు చనిపోయి బాధితురాలు సుగుణను ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కరెంట్ నిలిపివేసి లైనుకు మరమ్మత్తులు చేస్తున్నామని నిర్మానుష ప్రాంతం కావడంతో తీగ తెగిపడ్డ విషయం బయటకు తెలియలేదని, పంచనామా, పశువైద్యాధికారి, పోలీసుల నివేదిక ఆధారంగా ఉన్నత స్థాయి అధికారులకు గేదెల మృతి నివేదిక పంపిస్తామని 45 రోజులకు గెదెకు 40 వేల చొప్పున నష్టపరిహారం వస్తుందని అధికారులు తెలిపారు. అనంతరం ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు నాయకులు చనిపోయిన గేదెలను పరిశీలించి బాధితురాలతో మాట్లాడారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని కరెంట్ సమస్యలు తీర్చకుంటే ఆందోళన చేస్తామని ఎంపిపి స్పష్టం చేశారు. కాంగ్రెస్ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, వార్డుసభ్యులు వర్మ పవన్‌నాయక్, కోఆప్షన్ సభ్యులు నానవత్ సురేశ్‌నాయక్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, సాయిలు, సుమన్, సురేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ఫకీర్‌టెక్యాలో విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన గేదెల వద్ద ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కాం గ్రెస్ నేత మహేశ్‌గౌడ్

జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ నిఖిల

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిఖిల

హాజరైన అధికారులు

**వికారాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త ఃజాతీయ సమైక్యత వజ్రోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిఖిల అధికారులను ఆదేశించారు. ఈ నెల 16 నుంచి 18 వరకు నిర్వహించనున్న జాతీయ సమైక్యత వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వజ్రోత్సవాల ఏర్పాట్లపై పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వజ్రోత్సవాల ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయిలో మూడు రోజుల పాటు జరిగే వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను ఏరానపటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో జిల్లా యువన క్రీడల అధికారి, వికారాబాద్ డీఎస్‌పీ, ఆర్డీఓ లను, పరిగి నియోజకవర్గంలో పరిగి తహసీల్దార్, అదనపు ఎస్పీ లను, తాండూరు నియోజకవర్గంలో గిరిజన సంక్షేమశాఖ అధికారి, తాండూరు ఆర్డీఓ, డీఎస్పీ లను, కోడంగల్ నియోజకవర్గంలో జడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓ, డీఎస్‌పీ లను నోడల్ ఆఫీసర్లుగా నియమించినట్లు తెలిపారు. 16వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి బ్లాక్ గ్రౌండ్ వరకు 15 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు, మహిళా గ్రూప్ సభ్యులు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీలు, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పరిగిలో కోడంగల్ చౌరస్తా నుంచి మినీ స్టేడియం వరకు, తాండూరు నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి విలేమూన్ స్కూల్ వరకు, కోడంగల్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అగ్రికల్చర్ మార్కెట్‌యార్డు వరకు ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. బహిరంగ ర్యాలీలో ఎలాంటి అపశృతులు జరుగకుండా చర్యలుత తీసుకోవాలని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 14 వేల జెండాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ జెండాలకు కర్రలు పెట్టి ర్యాలీలో పాల్గొనే వారికి మున్సిపల్ సిబ్బంది అందజేయాలని తెలిపారు. 17న జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని, జిల్లా కేంద్రంలో ముఖ్యతిథి పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. అనంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ ఎన్టీఆర్ గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రి కార్యక్రమానికి జిల్లాలో ఉననటువంటి ఎస్టీ అధికారులు, సిబ్బంది, ఎస్టీ వర్గాల ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి మండలానికి ఒక వాహనం చొప్పున అవసరమైన వాహనాలను ఏర్పాటు చేసి తాగునీరు, భోజన వసతి కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. 18వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో లేదా, స్థానిక అంబేద్కర్ భవనంలో కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వజ్రోత్సవ వేడుకల్లో ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్‌కుమార్, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీటీఓ కోటాజీ, జిల్లా యువజన క్రీడల అధికారి హన్మంత్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వా స్‌కుమార్, వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

దిన దిన గండం

-నిబంధనలు పాటించని పరిశ్రమలు
-గాల్లో కలుస్తున్న కార్మికుల ప్రాణాలు
-సంక్షేమాన్ని మరచిన పరిశ్రమల యాజమాన్యాలు

ప్రమాదంలో మృతి చెందిన అవినాష్‌ను పరిశీలిస్తున్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య తదితరులు (ఫైల్)

నందిగామ సెప్టెంబర్ 13,ప్రభాతవార్త : ఓ వైపు కాలుష్యం బారిన పడి అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతుంటే...మరో వైపు పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఏక్షణాన ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక ప్రాణభయంతో బిక్కు బిక్కు మంటున్నారు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న యాజమాన్యాలు కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేశారు. ప్రమాదకర పరిశ్రమల్లో ఎందరో కార్మికులు ప్రమాదాలకు గురవుతున్న ఆ విషయాలను బయటకు పోక్కకుండా యజమానులు గోప్యంగా ఉంచుతున్నారు. నందిగామ మండల కేంద్రంలో ఉన్న క్రైడో లైఫ్ సైన్సెస్ ప్రైవేటు లిమిటెడ్ (ఫార్మకంపెనీ)లో విజయనగరం జిల్లాకు చెందిన అవినాష్ (25) రసాయన పరిశోధన ల్యాబ్‌లో టెక్నీషీయన్‌గా పని చేస్తున్నాడు. ల్యాబ్‌లో విషపూరిత రసాయానాలు మిక్సింగ్ చేసే క్రమంలో విషవాయువు పేలింది. ఈ వాయువును పీల్చిన అవినాష్ ఊపిరాడక అక్కడే కుప్పకూలీ మృతి చెందినట్లుగా వెల్లడైంది. ప్రమాదం జరిగిన మరుక్షణమే అవినాష్‌ను ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన ఆసుపత్రికి తరలించి ఉంటే ప్రాణం దక్కేందని పరిశ్రమల్లో పని చేసే కార్మికులు,కార్మిక సంఘాల నాయకులు బహుటంగా చెబుతున్నారు.

భద్రతను గాలికొదిలేశారు

పరిశ్రమలో పని చేసే కార్మికులకు సరైన భద్రత సౌకర్యాలు లేవని రక్షిత పరికర సామాగ్రి లేకనే ఎంతో మంది ప్రమాదాల బారిన పడిన సంఘటనలున్నాయి. రసాయనిక పరిశ్రమలో తయారైయే ఉత్పత్తులకు తగట్టుగా సెప్టీ పరికరాలను సంబంధిత యాజమాన్యం సమకూర్చాలి కాని ఈ పరిశ్రమలో భద్రతకు తిలోదకాలిచ్చి కేవలం ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్నారనేది జరిగిన ఘటనతో స్పష్టమవుతుంది. ప్రమాదకర యంత్రాల వద్ద పని చేసే కార్మికులు తప్పనిసరిగా తలకు హెల్మేంట్,మోఖానికి మాస్క్‌లు, కాళ్లకు బూట్లు,చేతులకు చెతి తొడుగులు విధిగా వాడేలా యాజమానులు చర్యలు తీసుకోవాలి. కార్మికులకు కనీస సౌకర్యాలు అంతంత మాత్రమే భోజన శాలలు,విశ్రాంతి గదులు,క్రీడా ప్రాంగణం బస్సు సౌకర్యం ,ప్రమాదకర సమయంలో అంబులెన్స్ సౌకర్యం ఉండవు క్రైడో లైఫ్ సైన్సెస్ పరిశ్రమలో ప్రమాదం జరిగిన అవినాష్‌ను ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్ ఉండి ఉంటే చనిపోయేవాడు కాదని స్పష్టమైంది. పని చేసే వద్ద కుప్పకూలీ మృతి చెందిన అవినాష్‌ను వాటర్ క్యాన్‌లను తెచ్చె,చిన్న చిన్న బాక్స్‌లను తరలించే యంత్రం తోపుడు బండపై లాగుక్కొని తెవడం హృదయ విదారకం గతంలో ఈపరిశ్రమలో పని చేసిన కార్మికులకు ప్రమాదాలు జరిగి ఇబ్బందులు పడుతున్నారనే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

ప్రాణం విలువ గడ్డిపోచతో

పరిశ్రమ యాజమానులు కేవలం ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని ఉత్పత్తులు పెంచుకుంటూన్నాయనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. పరిశ్రమ యంత్రాల మధ్య రాత్రింపగలు తన చెమటను చిందిస్తూ టార్గెట్‌ను పూర్తి చేస్తున్న కార్మికుల శ్రేయస్సును,సంక్షేమాన్ని గాలికివదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్మికుల ప్రాణం విలువను బెరాలను కుదుర్చుకుంటూ గడ్డిపోచతో సమానంగా చూస్తున్నారనే వదంతులు వెలుగు చూస్తున్నాయి. నిత్యం ఎదో ఒక చోట,ఎదో ఒక పరిశ్రమల్లో ఈలాంటి సంఘటనలు చోటు చేసుకుంటేనే ఉన్నాయి. కార్మికుల సంక్షేమం పట్టని యజామాన్యాలకు చుట్టాలుగా మారాయి. వారిచ్చే నజరానాలకు ఆశపడి కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేశాయనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైన సంబంధిత యజమాన్యాలు కార్మికులను యంత్రాలా చూడాకుండా కన్నబిడ్డల్లా భావించి పని చేసే కార్మికులకు భద్రత ఏర్పాట్లు చేసి,కార్మిక నిబంధనలకనుగుణంగా పరిశ్రమలను నడిపి అభివృద్ధికి కల్పతరువు కావాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

ప్రమాదం సంభవించిన క్రైడో లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ (ఫైల్)

అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలి

సమావేశంలో పాల్గొన్న డిఎల్‌పివో, ఎంపిపి, ఎంపీడీవో, ఎంపీవో

యాచారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త మండలంలోని వివిధ శాఖల అధికారులు విధులను సక్రమంగా నిర్వహించాలని డిఎల్‌పివో సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జాతీయ పంచాయితీ అవార్డులపై మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో 9 అంశాలపై సమావేశంలో చర్చించారు. వ్యవసాయం, విద్యుత్, మహిళా సమాఖ్య, పశుసంవర్ధకశాఖ, ఉపాధి హామీ పనులు వంటి ముఖ్యమైన తొమ్మిది అంశాలపై ఆన్‌లైన్‌లో పొందుపర్చి దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష, ఎంపిడివో విజయలక్ష్మి, ఎంపీవో ఉమారాణి, వివిధ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిరుత సంచరిస్తున్నట్లు అనుమానం

- భయం గుప్పెట్లో గిరిజనులు
- రెండు ఆవులను కొరికి చంపిన చిరుత

బషీరాబాద్,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త: చిరుత పంజాకు రెండు ఆవులు మృత్యువాత పడిన సంఘటన బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ అటవిలో ఆలస్యంగా వెలుగుచుసింది. మైల్వార్ తాండ గిరిజనులు తెలిపిన వివరాల ప్రకారం తాండకు చెందిన ఓ వ్యక్తి ఆవులను అటవికి మేత కోసం తీసుకెళ్లాడు మందలో నుండి రెండు ఆవులు తప్పిపోవడంతో మరుసటి రోజున అటవిలో గాలించగా రెండు ఆవులను చిరుత కొరికి చంపితిన్నట్లు ఆ వ్యక్తి అనుమానం వ్యక్తం చేశాడు. గతంలో కూడా కొంతమంది ఈ అటవిలో చిరుతను చూసినట్లు తెలిపారు. దీనిపై అటవి శాఖ అధికారులు నిఘా పెట్టాలని తండావాసులు కోరుతున్నారు.

ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటాం

అనారోగ్యం కారణంగా చనిపోయిన కుటుంబాలకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి

కీసర, సెప్టెంబర్13, ప్రభాతవార్తః
ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి ఆండగా ఉంటారని ఉంటుందని మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కీసర గ్రామానికి చెందిన పూండ్రు సాయికుమార్, వన్నిగూడ గ్రామానికి చెందిన కుక్కదువ్వు క్రిష్ణ, రాగుల లక్ష్మీల కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి సేవ ట్రస్ట్ ద్వారా చనిపోయిన ఒక్కోక్క కుటుంబాలకు 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతో పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బెలిది రమేష్‌గుప్తా, వార్డు సభ్యులు బండారి శంకర్‌గౌడ్, శీలం లలిత మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు రాములు, గ్రామ కమిటీ సభ్యులు చినింగణి బాలరాజు, ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్, ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ, యూత్ అధ్యక్షులు మెట్టు పరమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మహేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి రవీందర్‌గౌడ్, మైనారిటీ అధ్యక్షులు ఎండి ఆరీఫ్, యూత్ నాయకులు మధు, శెట్టి మధు, నాయకులు పాల్గొన్నారు.

12 మంది మహిళలకు కుట్టుమిషన్‌లు పంపిణీ

మహిళలకు కుట్టుమిషన్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

యాచారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
మండల పరిధిలోని చింతపట్లలో మన ఊరు - మన బడి ఆధ్వర్యంలో రోటరీ, రోటరక్ట్ సంస్థ సహకారంతో సంస్థ ప్రతినిధి వీరబొమ్మల సాయి నిఖిల్ బృందం మంగళవారం గ్రామంలోని అర్హులైన 12 మంది మహిళలకు ఉచితంగా ఎలక్ట్రికల్ కుట్టుమిషన్‌లు పంపిణీ చేశారు. అదే విధంగా ఇద్దరు విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయి నిఖిల్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులను గుఇరత ంచి కుట్టుమిషన్‌లు పంపిణీ చేయడానికి సహకరించిన మన ఊరు మన బడి వ్యవస్థాపకులు మహ్మద్ సాబేర్‌కు అభినందనలు తెలిపారు. సాబేర్ మాట్లాడుతూ త్వరలోనే మరి కొంత మందికి సంస్థ ద్వారా సహకారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ది పొందిన మహిళలు సంస్థకు, మహ్మద్ సాబేర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్‌కుమార్, నూర్జహాన్, వైష్ణవి, శుభమ్, శ్రద్ధ, శ్రీకంత, గ్రామ పెద్దలు వీరబొమ్మల రాజు, రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

విద్యార్థులకు యూనిఫాంలను అందజేస్తున్న సర్పంచి, తదితరులు.

షాద్‌నగర్, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త) :
షాద్‌నగర్ నియోజకవర్గం కొండన్నగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ప్రభుత్వం అందజేసిన యూనిఫాంలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండన్నగూడ గ్రామ సర్పంచి శ్రీనివాస్‌యాదవ్ హాజరై విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులంతా ఒక్కటే అని చాటి చెప్పడానికే ప్రభుత్వం ఈ యూనిఫాంలను అందజేస్తుందని, ప్రతి విద్యార్థి నిత్యం పాఠశాలలకు యూనిఫాంలోనే రావాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి విద్యార్థి అత్యు న్నత స్థానాల్లో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు, ఉపాధ్యాయుల, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆనారోగ్యంతో బాధపడుతున్న యువకుడిని పరామర్శించిన చైర్‌పర్సన్

సహాయం అందజేస్తున్న చైర్‌పర్సన్

కొత్తూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :
కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన నరసింహా కుమారుడు మురళికృష్ణ తీవ్ర అనారోగ్యంతో వారం రోజుల క్రితం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. అతడిని పరీక్షించిన వైద్యులు అతనికి కరోనాతో పాటు జాండీస్, లివర్ ప్రాబ్లం తదితర సమస్యలు ఉన్నాయన్నారు. రోగి వైద్యానికి 10లక్షల వరకు ఖర్చు అవుతాయన్నారు. విషయం తెలుసుకున్న కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్ హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి మురళీకృష్ణను వారి కుటుంబాన్ని పరామర్శించారు. తల్లిదండ్రులకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తనవంతు ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా డాక్టర్లను కలిసి మెరుగైన వైద్య సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. మురళీకృష్ణ వైద్యానికి అవసరమైన మేరకు మరింత సహాయం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని భరోసా కల్పించారు. మురళీకృష్ణ ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌తో పాటు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా ఎమ్మెల్యే సహాయంతో కృషి చేస్తామన్నారు.

గిరిజన నాయకుల ముందస్తు అరెస్టు

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త : గిరిజనులకు రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున గిరిజన సంఘాలు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో హుస్నాబాద్‌లో గిరిజన సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోతు భాస్కర్ నాయర్ మాట్లాడుతూ గిరిజన సంఘాల పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెల్లకుండా గిరిజన నాయకులను టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా ముందస్తు అరెస్టు చేపించడం సిగ్గుచేటన్నారు. అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని భేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు గుగులోతు రాజునాయక్, గిరిజన నాయకులు సత్యం నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు

హుస్నాబాద్‌లో సర్ధార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

హుస్నాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త
అమరవీరుల స్ఫూర్తితో బంగారు తెలంగాణ సాధనకై రాష్ట్ర ప్రజలు ఉద్యమించాలని బిజెపినేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు, చెక్కబండి విద్యాసాగర్ ఆధ్వర్యంలో శ్రీరాంచక్రవర్తి తెలంగాణ ప్రాంత విమోచన కోసం ఆపరేషన్ పోలో చేపట్టిన రోజు ఆగస్టు 14 అని, ఈ నేపథ్యంలో అప్పటి ఉప ప్రధాని సర్ధార్ వల్లబాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెన్సార్ బోర్డు మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, జిల్లా కోశాధికారి, హుస్నాబాద్ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, ఒబిసి మోర్చ జిల్లా కార్యదర్శి కందుకూరి సతీష్, నాయకులు బొమ్మగాని రవిందర్, కాయిత అరుణ్ రెడ్డి, సంపత్‌నాయక్, పట్టణ ఉపాధ్యక్షుడు పోలోజు రవిందర్, కిష్టయ్య, శ్రీనివాస్, శ్రావణ్, అక్కు శ్రీనివాస్, బిజెవైఎం నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, లింగారెడ్డి, కుమారస్వామి, సత్యం, సుధాకర్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేటలో...
మంగళవారం బిజెపి అక్కన్నపేట మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్రాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు అప్పటి ఉపప్రధాని సర్ధార్ వల్లబాయ్ పటేల్ సైనిక చర్యలు చేపట్టి రాష్ట్రన్ని భారతదేశంలో విలీనం చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ సైనిక చర్య చేపట్టిన రోజు సందర్భంగా పార్టీ నాయకులతో కలసి వీరాచారి సర్ధార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టి మోర్చ అధ్యక్షుడు నునావత్ మోహన్ నాయక్, అధికర ప్రతినిధి తిరుపతిరెడ్డి, నాయకులు భూక్య సుధాకర్, మహేందర్, కృష్ణ, ఐలయ్య, కళ్యాణ్ విష్ణు, శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్, గుగులోతు రాజునాయక్, చొక్కం గణేష్, రాజనర్సు పాల్గొన్నారు.

కొహెడలో...
కొహెడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రాంత విముక్తికై సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో నిర్వహించిన అపరేషన్ పోలో(పోలీసు చర్య) సెప్టెంబర్ 13 ప్రారంభించిన రోజును పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొహెడలోని పాత బస్టాండ్ సమీపంలో సర్ధార్ వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి ఆ పార్టీ నేతలు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ హైదారాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి ఆనాటి హోంశాఖ మంత్రి సర్ధార్ వల్లభాయ్ పటేల్ పోలీసు చర్య ఆపరేషన్‌లో పోలో సెప్టెంబర్ 13న ప్రారంభించి కేవలం నాలుగురోజుల వ్యవధిలో నిజం మెడలు వంచి సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిన మహానుభావుడు సర్ధార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజనీకాంత్‌రెడ్డి, బండ జగన్ యాదవ్, బొమ్మగాని శివకుమార్‌గౌడ్, చేపూరి తిరుపతి, కంది సత్యనారాయణరెడ్డి, గాజుల వెంకటేశ్వర్లు, పొన్నాల సాగర్, చిగురు సంజీవరెడ్డి, బండ సుమన్ యాదవ్, దాము కుమారస్వామి, నన్నే శ్రీనివాస్, గోవిందు రమేష్ పాల్గొన్నారు.

తొగుటలో...
తొగుట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :
నిజం నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించడానికి సర్దార్‌వల్లభాయ్ పటేల్ నిజం సంస్థానంపై ఆర్మీ బలగాలను(ఆపరేషన్ పోలో) సెప్టెంబర్ 13న ప్రారంభించిన మంగళవారం మహనీయులు సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను సర్మించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి, బిజెవైఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విభీషన్‌రెడ్డి, నంట స్వామిరెడ్డి, నరేష్ గౌడ్, కళ్యాణ్ దాస్, గుడికందుల ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, స్వామి, నవీన్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, గుల్ల రాజు, సాగర్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తొగుటలో పటేల్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పిస్తున్న బిజెపి, బిజెవైఎం నాయకులు

పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం చరిత్రాత్మకం: మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త): కొత్తగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని సిఎం కెసిఆర్ నేతృత్వంలో అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయంఅని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశం గర్వించదగ్గ మేధావి అని, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దశ దిశ నిర్దేశించి నటువంటి మహానుభావుడు అన్నారు. అనేక కులాలు, మతాల సమాహారమైన దేశంలో అందరికి సమాన అవకాశాలు కల్పిస్తూ ఐక్యతను, సమగ్రతను చాటే విధంగా భారత రాజ్యాంగాన్ని అందించిన మహా శిల్పి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అన్నారు. సమాజం పక్షాన చొరవ చూపడం నిజంగా అభినందనీయమన్నారు. సిఎం కెసిఆర్ నిర్ణయాన్ని అందరూ ఆమోదయోగ్యం తెలిపారని, పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. సమావేశంలో ఎంపిపి అమరావతి, వైస్ ఎంపిపి బెల్దె కృష్ణాగౌడ్, ఎంపిటిసి సభ్యులు, మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాల రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

హర్షం

గజ్వేల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త): అసెంబ్లీలో మంత్రి కెటిఆర్ కొత్త పార్లమెంట్ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టాలని తీర్మాణాన్ని ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం అభినందనీయమన్నారు. మహాత్మగాంధీకి ఏమాత్రం తగ్గని మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టడం సముచితంగా ఉంటుందన్నారు. చట్టాలు చేసే ముందు, సంస్కరణలు చేసే ముందు భారత సమాజాన్ని అర్థం చేసుకోమని చెప్పిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. సమసమాజం నిర్మాణం కోసం అనునిత్యం పోరాడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావంతో దేశ నిర్మాణం సాగాలన్న అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలి

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు బాబా సాహెబ్ అంబేద్కర్ పేరును నామకరణం చేయాలని జగదేవ్‌పూర్ మండలకేంద్రం వార్డు సభ్యులు మచ్చ గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో పార్లమెంట్‌కు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పేరు పెట్టడానికి ఏకగ్రీవంగా తీర్మాణం చేస్తామనడం గొప్ప విషయమని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దళితుల పట్ల గౌరవం ఉందని, దళితుల అభివృద్ధి కోసం దళితబంధు తదితర పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని కోరుతున్నట్లు తెలిపారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు

మర్కుక్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తిలో టిఆర్ఎస్ యూత్ విభాగం మండల అధ్యక్షుడు కర్ణాకర్ దంపతులు మంగళవారం గణనాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ డిఎంహెచ్‌వో కస్తూరి సౌమ్య

హుస్నాబాద్, సెప్టెంబరు14, ప్రభాతవార్త : సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో కస్తూరి సౌమ్య అన్నారు. మంగళవారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాదులతో పాటు డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వ్యాది సోకకుండా ఉండేందుకు ప్రజలు తమ ఇండ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరం వచ్చి రెండు రోజులైన తగ్గకపోతే కచ్చితంగా డెంగ్యూ పరీక్షలు చేసుకోవాలని ఈ పరీక్షను పట్టణంలోన ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ డయగ్నోసిస్ హబ్‌లో ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వర్షాలు కురిసే సమయంలో తేలికపాటి జ్వరాలు వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

గజ్వేల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త): మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గజ్వేల్‌కు చెందిన మున్నూరుకాపు ఉపాధ్యాయులు గంగిశెట్టి కవితనర్సింలు, నవనీతరాజు, మాడాల రవీందర్‌లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రభుత్వం తరపున ప్రశంసలు పొందిన సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు చంద నర్సింలు, బండ్ల స్వామి, గంగిశెట్టి నర్సింలు, ఆర్‌కె.శ్రీనివాస్, అల్వాల బాలేష్, న్యాయవాది హరికృష్ణ, నాయిని కృష్ణమూర్తి, మామిడి శంకర్, శేఖర్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త): మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన జూపల్లి హనుమవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ రజక సంఘం సభ్యులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రజక సంఘం తరపున రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి రజక సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, జూపల్లి రాజశేఖర్, రాచకొండ యాదగిరి, రాచమల్ల శ్రీనివాస్, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, సంయుక్త కార్యదర్శి మర్రిగడ్డ తిరుపతి, రాచమల్ల సత్తయ్య, రాచమల్ల సీతయ్య, రాచకొండ దశరథ, పరదేశి బిక్షపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

తొగుట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : అనారోగ్యంతో మరణించిన మండల పరిధిలోని వెంకట్రావుపేటకు చెందిన సుతారి కనకయ్య కుటుంబానికి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో అండగా ఉంటామని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి హామీ ఇచ్చారు. సుతారి కనకయ్య గాంధీఆసుపత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం వేకువ జామున మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న అయన బాధిత కుటుంబీకు లను పరామర్శించి ఓదార్చారు. ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలుతో కలిసి రూ. 4500 ఆర్థిక సహాయాన్ని అందించారు. కనకయ్య మృతి భార్య, పిల్లలు అనాధలయ్యారని అవేదన వ్యక్తం చేశారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పిట్ల వెంకటేష్, ఎంగలి వినోద లక్ష్మణ్, నాయకులు పిట్ల వెంకటయ్య, సుతారి రాములు, పాత్కుల బాలేష్, రాంబాబు, కంకణాల స్వామి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గురువులతోనే సమాజం, వ్యవస్థ మార్పు సాధ్యం : ఎమ్మెల్సీ

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి, జిల్లా పరిషత్ చైర్మన్‌లు

వర్గల్, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):
ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్సీ కూరరఘోత్తంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వర్గల్‌లో రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ ఉత్తమ అవార్డు గ్రహీత రాజశేఖరశర్మతో పాటు జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులుపొందిన 24 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్ళుగా ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు లేవన్నారు. గురువుల ప్రత్యేక దృష్టితోనే సమాజం, వ్యవస్థలో మార్పు ఉంటుందని, అయితే పాలకులు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరిస్తూ మానసికంగా వేధిస్తున్నారని తెలిపారు. 317 జీవోతో 9శాతం ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లుతుండగా, సింగిల్ టీచర్ల బదిలీలతో 4 శాతం నష్టానికి తెచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా 13 జిల్లాలను ప్రభుత్వం బ్లాక్ లీస్టులో పెట్టడంతో భార్యాభర్తల బదిలీలు నిలిచిపోయినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడనప్పటికీ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తుందని, అలాగే నోషనల్ ఇంక్రిమెంట్లు, బదిలీలు, రూ.398 వేతన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రెండు నెలలుగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించని పక్షంలో తమ కార్యాచరణ ప్రకటించాల్సి వస్తుందని చీఫ్ సెక్రటరీ దృష్టికి తెచ్చినట్లు స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు ఐక్యంగా ఉంటూ సమస్యల పరిష్కారంలో భాగస్వాములుకావాలని, ఇందుకు పూర్తి సహకారం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజారాధాకృష్ణశర్మ, ఎంపిపి లతరమేష్‌గౌడ్, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల విద్యాధికారి సునీత, ఉపాధ్యాయ సంఘ నేతలు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, రాజశేఖరశర్మ, పర్వతం నర్సయ్య, చంద్రారెడ్డి, మల్లికార్జున్, వెంకటేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పిసిడబ్ల్యూపజిఎం నూతన కమిటీ ఎన్నిక

ఎన్ఎఫ్‌సీనగర్‌లో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:
ఘట్‌కేసర మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ లక్ష్మినగర్‌లోని బెరిత్ ఫ్యామిలి వర్షిప్ సెంటర్‌లో మంగళవారం ఫాస్టర్స్ అసోసియేషన్ ఎన్నిక జరిగింది. ఘట్‌కే సర్, పోచారం మున్సిపాలిటీలు, మండలంలోని సంఘ సేవకులు సమావే శానికి హాజరు కాగా కమిటీపై చర్చించి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా రెవడెండ్ గంధం ఈవెంట్స్ పాల్, అధ్యక్షులుగా అపోస్తులు సురేందర్‌పాల్, ఉపాధ్యక్షులుగా రెవరెండ్ కేశవకుమార్, కార్యదర్శిగా సుక్క జాషువా, కోశాధికారిగా రెవరెండ్ ఏసు రమేశ్, సంయుక్త కార్యదర్శిగా కాపు కుమార్, అసోసియేట్స్ ట్రెజరర్‌గా చిన్న పీటర్‌లను ఎంపిక చేశారు. రిబ్కాశ్యామ్ నాతారి, బిషప్ పాలంగి జోసఫ్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. రెవరెండ్ డాక్టర్ ధన్‌రాజ్‌కోట విచ్చేసి కమిటీని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసంద ర్భంగా ఘట్‌కేసర మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, కోఆప్షన్ సభ్యురాలు బొట్టు అరుణ కృపా నిధి, బిసి సెల్ అధ్యక్షులు బర్ల హరిశంకర్‌లు విచ్చేసి నూతన కమిటీని అభి నందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తాం

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా నుంచి పోలీసు నిర్బంధాలను అధిగమిస్తూ టిపిటిఎఫ్ జిల్లా ప్రతినిధులు ఛలో అసెంబ్లీకి

అసెంబ్లీ తీర్మానంపై హర్షం

ఆమనగల్లులో హర్షం వ్యక్తం చేస్తున్న సురమళ్ళ సుభాష్

ఆమనగల్లు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:
భారత పార్లమెంట్ నూతన భవనానికి రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డా.బిఆర్. అంబేద్కర్ పేరును పెట్టాలని తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయడం హర్షించదగినదని మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్ హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరును నామకరణం చేస్తే సామూహికంగా దేశ ప్రజలు రాజ్యాంగ నిర్మాతకు ఇచ్చిన గౌరవంగా భావి తరాలకు తెలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో గర్వకారణంగా పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ పేరును నిర్ణయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటిశాఖ మంత్రి కెటిఆర్‌కు అంబేద్కర్ అభిమాన సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సుభాష్ తెలియజేశారు. కార్యక్రమంలో వంకేశ్వరం భీమయ్య, వస్పుల సాయిలు, వడ్డెమోని శివకుమార్, ప్రసాద్, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, యాదయ్య, జంగయ్య, రమేశ్, శేఖర్, దేవేందర్, గోపి తదితరులు ఉన్నారు.

సేవల్లో క్రాంతి కిరణం నవీన్ రెడ్డి

-సేవాలాల్ గుడి నిర్మాణానికి భారీ విరాళం

సేవాలాల్ మహారాజ్ ,దుర్గామాత గుడుల నిర్మాణ పనులకు విరాళం అందజేస్తున్న నవీన్ రెడ్డి

నందిగామ సెప్టెంబర్ 13,ప్రభాతవార్త :
ప్రజలే దేవుళ్లుగా...సమాజమే దేవాలయంగా భావిస్తూ తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితము చేసిన ఉమ్మడి జిల్లాల మాజీ జడ్పిచైస్ చైర్మన్ నాగరకుంట నవీన్ రెడ్డి సేవలను ప్రజలు ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు. నందిగామ మండలం చాకలిధని గుట్ట తండాలో నూతనంగా నిర్మిస్తున్న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ,దుర్గామాత దేవాలయాలకు రూ. 211,111 లు విరాళంగా నగదు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ...తండాలో దేవాలయాలను నిర్మించడం శుభ పరిణామమన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు మానసిక ప్రశాంతతకు నిలయమైన పవిత్ర దేవాలయాల నిర్మాణ పనులకు తాను ఉడత భక్తిగా విరాళం అందజేయడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఇటు ప్రజాసేవలో అటు రాజకీయాల్లో సమాజవికాసానికి తోడ్పాటునందిస్తున్న నవీన్ రెడ్డి సేవలను గిరిజన ప్రజలు అభినందనల వెల్లువను కొనసాగిస్తున్నారు.

గ్రామ సభలో పలు అభివృద్ధి పనులపై చర్చించిన గ్రామస్తులు

కాచవాని సింగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న సర్పంచ్ వెంకట్ రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:
మండలంలోని కాచవాని సింగారంలో మంగళ వారం జరిగిన గ్రామ సభలో పలు అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించినట్లు సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి తెలిపారు. గ్రామంలోని తాగునీటి సమస్య, హరితహారం, డ్రైనేజీ తదితర సమస్యలపై గ్రామ సభలో చర్చించినట్లు తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డులకు కృష్ణాతాగునీటిని సరఫరా చేయాలని, మురుగునీరు రోడ్లపైకి రాకుండా భూగర్భడ్రైనేజి నిర్మాణ పనులు చేపట్టాలని చర్చించినట్లు తెలిపారు. గ్రామంలో యథావిధిగా హరితహారం పనులు కొనసాగాలని చర్చించినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ, ఉప సర్పంచ్ సిహెచ్. గీత, కార్యదర్శి దుబ్బాక వేణుగోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు రజిత, మహేశ్, లలిత, సుదర్శన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేసిన యువకులు

ఎన్నారం గ్రామంలో గుంతలమాయంగా ఉన్న రోడ్డుకు జేసిబి సాయంతో మరమ్మతులు చేసిన యువకులు

కోట్‌పల్లి, సెప్టెంబరు,13, ప్రభాతవార్త :
రోడ్లు ఎక్కడ చూసిన అక్కడే గుంతమాయంగా పూర్తి అధ్వానంగా మారడంతో వాహన దారులు గుంతల మాయంగారహదారిపై వేళ్ళలంటే ప్రమాధలు భారిన పడుతున్నారని దీంతో రోడ్డు మరమ్మత్తుల చేయడానికి మండల పరిధిలోని ఎన్నారం గ్రామ యువకులు మంగళవారం నాడు శ్రమధానం కార్యక్రమం పెట్టుకోని ఎక్కడేక్కడ ఉన్న గుంతలను జేసిబి సాయంతో గుంతలను ప్రమాధలు భారిన పడకుండా ఉండేందుకు గుంతలను పూడ్చిరు. తనకు దోచ్చినంత డబ్బులు వేసి గుంతలను పూడ్చిరు. బంట్వారం, వేళ్ళలంటే ఇదే రహదారిపై అధికారులు, ప్రజా ప్రతినిధులు వేళ్ళుతున్న పట్టించుకోవడం లేదని దీంతో తరచూ ప్రమాధలు జరుగుతున్న అధికారులకు పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్థుల ప్రజలు విమర్శిస్తున్నారు. యువకులు ముందుకు గుంతలను పూడ్చివేసినందుకు పలు గ్రామస్థులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో యాకుబ్,శ్రీనివాస్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, వెంకటయ్య, ఖాజా, ఇస్మాయిల్,బాబా, బోగ్గులరాజు, జలాల్, చాంద్‌పాష, ఖధీర్, తదితరులు ఉన్నారు,

దళితులను దూషించిన ఎస్సైను సస్పెండ్ చేయాలి

కొడంగల్ రూరల్, సెప్టెంబర్, 13 (ప్రభాతవార్త)ః
దళితుల పట్ల అసభ్యపదజాలతంతో కులం పేరుతో దూషించిన ఎస్సైను వెంటనే సస్పెండ్ చేయాలని అంబేద్కర్ యువజన సంఘం కొడంగల్ పట్టణ అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ఎస్సీ కాలనీలో జరిగిన ఘర్షణలో అక్కడికి చేరుకున్న మహిళా ఎస్సై ప్రవంతిరెడ్డి దళితులను కులం పేరుతో దూషించడం సరైంది కాదన్నారు. దళితులను కించపర్చే విధంగా కులం పేరుతో దూషించిన ఎస్సైపై పోలీసు ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

బిజెపి నుండి దేశానికి విముక్తి సాధిద్దాం

ఆమనగల్లు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:
ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ధారదత్తం చేస్తూ బిజేపి ప్రభుత్వం భారతదేశానికి తీరని అన్యాయం చేస్తుందని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు బోడ సామెల్, జగధీశ్ ఆరోపించారు. దేశంలో మత అలజడులు సృష్టిస్తూ ప్రజలలో నెలకొన్న ఐక్యతను దెబ్బతీసేందుకు బిజేపి కారణమవుతుందని ఆయన విమర్శించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వారోత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీ మంగళవారం 4వ రోజు ఆమనగల్లు పట్టణానికి చేరుకుంది. సిపిఎం పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీలో పాల్గొని వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఆమనగల్లులో పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో జిల్లా కార్యదర్శి జగధీశ్ మాట్లాడుతూ నాడు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగసాయుధ పోరాటంతోనే నిజాం ప్రభువు నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. అంతేకాకుండా తెలంగాణలో దొరలు, భూస్వాములు, దేశముఖ్‌ల అరాచకాలు చేశారని, వీరి ఆగడాలను ఎప్పటికప్పుడు ధైర్యంగ ఎదుర్కున్న చరిత్ర కమ్యూనిస్టులకే దక్కుతుందని వివరించారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో దాదాపు 4000 మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను అర్పించిన విషయం తెలంగాణ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. పెత్తందారి వ్యవస్థకు కమ్యూనిస్టులు ఎప్పుడూ వ్యతిరేకమని జగధీశ్ అన్నారు. జాతీయ ఉద్యమంలో,

ఆమనగల్లుకు చేరుకున్న సిపిఎం బైక్ ర్యాలీ

తెలంగాణ సాయుధ పోరాటంలో బిజేపి, ఆర్ఎస్ఎస్ పాత్ర ఎక్కడా లేదని, బ్రిటీష్ వారికి వీరు సేవలకులుగా పనిచేశారని పేర్కొన్నారు. రాష్ట్ర బిజేపి ఛీఫ్ బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర ప్రజాధరణ లేనిదని ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి, రవికుమార్, పిప్పళ్ళ శివశంకర్, కానుగుల అరుణ్‌కుమార్, గుమ్మడి కురుమయ్య, దుబ్బ చెన్నయ్య, కానుగుల వెంకటయ్య, శివగల రమేశ్, పోలె నరసింహ్మా, సాయిలు, చెన్నయ్య, పోచయ్య, జంగయ్య, పర్వతాలు, ఎల్లేశ్ చరన్, శంకర్, ప్రకాష్, కారత్ తదితరులు ఉన్నారు.

మై హోం సంస్థ సహకారంతో ముచ్చింతలలో అభివృద్ధి కార్యక్రమాలు

-బిజెవైఎం ఉపాధ్యక్షుడు ప్రదీప్

శంషాబాద్ సెప్టెంబర్13,ప్రభాతవార్త :
శంషాబాద్ మండలంలోని ముచ్చింతల గ్రామంలో మై హోం సంస్థ సహకారంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని శంషాబాద్ మండల బిజెవైఎం ఉపాధ్యక్షుడు గ్రామపంచాయతీ సభ్యులు కారుకొండ ప్రదీప్ తెలిపారు.ముచ్చింతల గ్రామం నగరానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికి ఇక్కడ బిజెపి సర్పంచ్ అధికారంలో ఉండడంతో ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం ఎలాంటి నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు ఉద్దేశపూర్వకంగా తమ గ్రామాన్ని అభివృద్ధి చెందాకుండా అడ్డుపడుతున్నారని గ్రామాభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని పలు సార్లు కలిసి విన్నవించనప్పటికి పట్టించుకోవడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.మై హోం సంస్థ స్వర్ణ భారతీ ట్రస్ట్ లాంటి పెద్ద సంస్థల తమ గ్రామంలో ఉండడంతో గ్రామాభివృద్ధికి వారు తోడ్పాటు అందిస్తున్నారని వివరించారు.మై హోం సంస్థ అధినేత జూపల్లి రామేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకొని తమ గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నారని వివరించారు.అన్ని ఆధునిక హంగులతో నూతన పాఠశాల భవనానికి ఏరాపట్లు చేస్తున్నారని ఇప్పటికే రెండు అంతస్తులు నిర్మాణం

ముచ్చింతల గ్రామంలో నూతన పాఠశాలను నిర్మిస్తున్న దృశ్యం

పూర్తి చేయడం జరిగిందని అన్నారు.తమ గ్రామ అభివృద్ధికి పెద్ద మనసుతో నిధులు కేటాయిస్తున్న రామేశ్వరరావు గారికి గ్రామస్తుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నారు.ప్రదీప్ స్పష్టం చేశారు.తమ గ్రామంలో ఇప్పటికి పూర్తిస్థాయిలో అంతర్గత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం వీధిలైట్ల ఏర్పాట్లు చేపట్టలేదని అన్నారు.ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాలకు సమాన నిధులు కేటాయించాలని కోరారు.భూములు రిజిస్ట్రేషన్‌ల ద్వారా గ్రామాలకు వచ్చే నిధులను ప్రభుత్వం పక్కదాని పట్టించడంతో గ్రామాల్లో అభివృద్ధి చెందలేకపోతున్నాయని పేర్కొన్నారు.

అవినీతి, నియంత పాలనకు ప్రజలే బుద్ధిచెబుతారు

-మంత్రి మల్లారెడ్డి అవగాహన లేని అసమర్థుడు: విక్రమ్‌రెడ్డి
-మంత్రులు రాజీనామా చేస్తే ఎంపిపి కూడా..
-అప్పుల తెలంగాణ..ప్రభుత్వ, పార్కు స్థలాలు ఆక్రమణ
-టిఆర్ఎస్ నేతలు వ్యక్తిగత దూషణలు మానుకోవాలి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:
రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి, రాచరిక పాలనకు అంతం పలికేందుకు ప్రజలు సిద్ధం అవుతున్నారని బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ పంక్షన్‌హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్‌పార్టీ నాయకులు మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడాన్ని ఆయన ఖండించారు. మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశంలో విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి తన పదవికి రాజీనామా చేస్తే మేడ్చల్ నియోజకవర్గానికి ప్రభుత్వం నిధులు ఇస్తుందని అభివృద్ధి జరుగుతుందన్నారు. టిఆర్ఎస్‌పార్టీలో చేరిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు ముందుగా తమ పదవులకు రాజీనామా చేస్తే ఎంపిపి సుదర్శన్‌రెడ్డి కూడా తన పదవి నుంచి తప్పుకుంటారని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తుందని ప్రజాప్రతినిధులు గ్రామాలను అభివృద్ధి చేయలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని టిఆర్ఎస్ సర్కారు దుబారా ఖర్చులతో అప్పుల తెలంగాణాగా మార్చిందని దుయ్యబట్టారు. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికలు సిఎం కేసీఆర్ పనితీరును స్పష్టం చేశాయని, అసెంబ్లీలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా సభ నుంచి సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అని, నిర్బంధాలు, బెదిరింపులకు బిజెపి భయపడదని సిద్ధాంతాలు కల్గిన నేతలు తమ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతల ప్రోద్బలంతో గ్రామాల్లో ప్రభుత్వభూములు, పార్కు స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని, పోలీసులు గులాబి నాయకులకు గులాం చేస్తున్నారని అధికారం ఎప్పటికి శాశ్వతం కాదన్నారు. ఎంపిపికి బిజెపి అధిష్టానం అండగా ఉంటుందని ఆయన రాజీనామా చేయాలనే హక్కు టిఆర్ఎస్‌కు లేదన్నారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామా

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి

నికి కోటి రుపాయలు, దళిత బంధు ఇస్తే తాను తప్పకుండా రాజీనామా చేస్తానని మరోసారి స్పష్టం చేశారు. మంత్రి మల్లారెడ్డి కావాలనే తనపై కక్షపూరితంగా దాడి చేయించే ప్రయత్నం చేశారని, ప్రజాప్రతినిధులను కొనుగోలు చేయడం, బెదిరించడం మంత్రి పదవిలో ఉండి చేయడం సిగ్గు చేటన్నారు. మండలానికి హెచ్ఎండిఏ నుంచి నిధులు మంజూరు చేయాలని మంత్రులు కెటిఆర్, మల్లారెడ్డి, కమీషనర్ అర్వింద్‌కుమార్‌లకు పలు సార్లు విజ్ఞప్తి చేసినా నిధులు విడుదల చేయలేదని అభివృద్ధి చేయలేక బిజేపిలో చేరానని తన రాజీనామాను టిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేయడం అర్థరహితమన్నారు. నిధులు లేక స్థానిక సంస్థల వ్యవస్థ గాడి తప్పిందని ప్రజలు, ప్రజాప్రతినిధులు అసంతృప్తితో ఉన్నారని, వివిధ వర్గాలకు ఇవ్వాల్సిన కార్పొరేషన్ ఋణాలను ఆపివేశారని ఆరోపించారు. ఈనెల 17న తెలంగాణ విమోచన దినం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. బిజెపి ఓబిసిమోర్చ రాష్ట్ర నాయకులు గుండ్ల అంజనేయులు, జిల్లా మహిళామోర్చ ప్రధాన కార్యదర్శి-ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, జిల్లా దళితమోర్చ అధ్యక్షులు-మాజీ ఎంపిటిసి కప్పరగళ్ల కరుణాకర్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి మహిపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి, టిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. ఈసమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గసభ్యులు ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, ప్రధానకార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, మున్సిపల్ ప్రధానకార్యదర్శి గుండ్ల రామతీర్థగౌడ్, ఉపసర్పంచ్ మాయ నరేశ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, వార్డు సభ్యులు గుండ్ల అంజనేయులు, బేలె సురేశ్, నాయకులు బద్దం నర్సింహ్మరెడ్డి, ఏనుగు మచ్చేందర్‌రెడ్డి, కొమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, పిట్టల రాజు, మెడబోయిన రాజు, కొత్త బాలుయాదవ్, ఏనుగు సదాశివరెడ్డి, కట్ట రాజశేఖర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, చిల్కమారి రాము తదితరులు పాల్గొన్నారు.

నేడు తూంకుంటలో టియుడబ్ల్యుజె-ఐజెయు జిల్లా ద్వితీయ మహాసభలు

-పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి

శామీర్‌పేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త
శామీర్‌పేట మండలం (తూంకుంట మున్సిపాల్టీ) తూంకుంటలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షణ్‌హాల్‌లో టియుడబ్ల్యుజె-ఐజెయు మేడ్చల్ జిల్లా శాఖ ద్వితీయ మహాసభలు బుధవారం ఉదయం జరుగుతున్నందున ఆ పోస్టర్‌ను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం మంత్రి నివాసంలో మేడ్చల్ జిల్లా శాఖ టియుడబ్ల్యుజె-ఐజెయు ద్వితీయ మహాసభల పోస్టర్‌ను మంత్రి మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, కౌన్సిలర్ పి.నర్సింగ్‌రావుగౌడ్, తూంకుంట మున్సిపాల్టీ టిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్, కూకట్‌పల్లి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల నుంచి సంఘ జర్నలిస్టులు అందరు పాల్గొనటం జరుగుతుందన్నారు. జిల్లాకు చెందిన మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, పలువురు ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, జిల్లా అధికారులను హాజరు కానున్నారు.

తూంకుంటలో జరిగే టియుడబ్ల్యుజె-ఐజెయు మేడ్చల్ జిల్లా ద్వితీయ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్రమంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, నాయకులు పి.వీరారెడ్డి,పి.నర్సింగ్‌రావుగౌడ్, ఎన్.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలి



ఆమనగల్లులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఒగ్గు మహేశ్

ఆమనగల్లు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:
నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బిఆర్. అంబేద్కర్ పేరును పెట్టాలని ఆమనగల్లు మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బడుగు బలహీన వర్గాల ప్రజల మేలు కాంక్షించి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మంగళవారం ఆమనగల్లులోని అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఒగ్గు మహేశ్ సంఘం ప్రతినిధులతో కలిసి పార్లమెంట్ నూతన భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కోరారు. భారత రాజ్యంగం పుణ్యాన ప్రతి వర్గానికి న్యాయమైన, సమాన హక్కులు అందుతున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ చేసిన సేవలకు తగిన గుర్తింపు ఇవ్వాలని మహేశ్ కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎనుముల రమేశ్, ప్రచార కార్యదర్శి హఫీజ్, మల్లేశ్, దర్శన్, శ్రీరామ్, ప్రవీణ్, శివ, నరేందర్‌నాయక్, గోపి తదితరులు పాల్గొన్నారు.

తాండూరు మండలం రాంపూర్ తండాలో పని చేస్తున్న హెడ్‌మాస్టర్ కె.మనోహర్ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన సందర్భంగా సన్మానిస్తున్న ఎంపిపి అనిత గౌడ్,జడ్పిటిసి మంజూల,వైస్ ఎంపిపి స్వరూప,ఎతఱ వెంకటయ్య గౌడ్,

ఫార్మాసిటీ శంకుస్థాపనను అడ్డుకుంటాం

సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

యాచారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో మంగళవారం ఫార్మాసిటీ భూ భాదిత రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ఫార్మాసిటీ ఏర్పాటును మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. ఫార్మాసిటీ వలన చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు హైద్రాబాద్‌కు ముప్పు ఏర ్పడుతుందన్నారు. జల, వాయు కాలుష్యం ఏర్పడుతుందన్నారు. విషతుల్య కంపెనీల వలన లాభం కన్నా నష్టాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు పెట్టాలని, భూములు ఇవ్వని పట్టా రైతుల జోలికి వెళ్లకండని, పట్టా భూములు ఇచ్చిన రైతులకు 120 గజాల స్థలాన్ని తక్షణమే ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములలో సాగులో లేరనే కారణం చూపుతూ వందల కొద్ది రైతులకు ఇప్పటి వరకు పరిహారాన్ని ఇవ్వలేదని, వారికి తక్షణమే పరిహారం ప్రకటించాలని, దసరాకు ఫార్మాసిటీ శంఖుస్థాపనను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జి సామా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష 11వేలు పలికిన తొండుపల్లి రాక్‌స్టార్ వినాయకుడి లడ్డు



లడ్డును కైవసం చేసుకున్న మాజీ సర్పంచ్ బక్క రత్నం

శంషాబాద్ సెప్టెంబర్13,ప్రభాతవార్త :
శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి రాక్‌స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణేష మండపంలోని లడ్డును స్థానిక మాజీ సర్పంచ్ శంషాబాద్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్క రత్నం లక్ష పదివేల రూపాయలకు సొంతం చేసుకున్నాడు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన లడ్డు వేలం పాటలో బక్క రత్నం లడ్డును కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు బక్క శ్రీకాంత్,స్థానిక నాయకులు రాచమల్ల నరసింహ,మంద రవి, బక్క దర్శన్,బక్క శివ,నరసింహ,ముస్తఫా,తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ ఇంటింటి ప్రచారం ముమ్మరం

కేశంపేట మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ టీపీ పార్టీ నాయకులు.

షాద్‌నగర్, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త) :
వైఎస్సార్ టీపీ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ షాద్‌నగర్ నియజకవర్గంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మంగళవారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మహమ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి వీదిలో ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ టీపీ పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చి ప్రజలపై అధిక భారాన్ని మోపుతున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని తీసుకురావడానికి వైఎస్ షర్మిలమ్మ ప్రజల కోసం పోరాడుతూ ముందుకు వెలుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సహితం ఇదే మాదిరిగా అందరం కలిసి కట్టుగా ప్రజల పక్షాన పోరాటాలు చేసి నియోజకవర్గంలో వైఎస్సార్ టీపీ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఫరూఖ్‌నగర్ మండల కన్వీనర్ గోపి నాయక్, కో కన్వీనర్ వైఎస్ చౌదరి, బీసీ సెల్ నర్సింములు, క్రిస్టియన్ మైనార్టీ కన్వీనర్ ఆశీర్వాదం, నియోజకర్గ మైనార్టీ కన్వీనర్ ఎం.డి. జహంగీర్, నందిగామ మండల కన్వీనర్ ఈదుల

సిఎం సహాయ నిధి పేదలకు ఎంతో మేలు

- టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి



చెక్కును అందజేస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

పెద్దేముల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:
సిఎం సహాయ నిధి పేదలకు ఎంతో మేలని మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన సమీనా భేగం కుటుంబానికి సిఎం సహాయనిధి చెక్కును ఆయన అందజేసారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ సర్కార్ ముందుకు దూసుకెళుతోందని అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు ఎంతో బాసటగా నిలుస్తోందని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటి మాజీ డైరెక్టర్ యాసని బాలప్ప, నాయకులు సయ్యద్ ఇబ్రాహీం, తెరువటి క్రిష్ణ, తాండ్ర సాయులు, చెక్క రాంచెందర్, గిడ్డ రత్నం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

పాఠశాలలో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మాజీ ఎంపిపి పద్మ జగన్‌రెడ్డి

మేడ్చల్, సెప్టెంబర్ 13. ప్రభాతవార్త ః
విద్యార్థులు కష్టపడి చదివి మంచి ప్రతిభ కనబర్చాలనిగౌడవెల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మాజి ఎంపిపి పద్మజగన్‌రెడ్డి అన్నారు.మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్,మాజి ఎంపిపితో కలిసి మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులు చదువులో రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చదవులో ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు సదానంద్‌గౌడ్, ప్రభాకర్ ముదిరాజ్, గణేష్ యాదవ్, రాజుగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆ ఉపాధ్యాయుడు ప్రతిరోజు ఇంతే

బషీరాబాద్,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:
ప్రతిరోజు ఉదయం 09 గంటలకు తెరవాల్సిన పాఠశాల ఉపాధ్యాయుని ఇష్టానుసారంగా నడుస్తుంది. బషీరాబాద్ మండల పరిధిలోని మండల పరిషత్ పాఠశాలలు అన్ని ప్రతిరోజు ఉదయం 09 గంటలకు తెరిచి విద్యార్థులకు విద్యబోధన కొనసాగిస్తుంటే,మైల్వార్ తండాలోని మండల పరిషత్ పాఠశాలకు మాత్రం ఉపాధ్యాయుడు ఎప్పుడు వస్తాడో ఎప్పుడు పోతాడో ఎవరికీ తెలియని పరిస్థితి.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు మంగళవారం నాడు పాఠశాలకు సమయానికి రాకపోవడంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు పాఠశాల బయట గోళీలు ఆడుతూ కనిపించారు.బాలికలు అరుగుపై ముచ్చటడుతూ కుర్చున్నారు.ఈ విషయంపై విద్యార్థులను ప్రశ్నించగా ప్రతిరోజు ఉపాధ్యాయుడు పాఠశాలకు ఆలస్యంగా వస్తాడని అప్పటి వరకు తాము ఇలాగే ఆడుకుంటామని బదులిచ్చారు. మండల మారుమూల గ్రామాలల్లో,తండాలల్లో ఇలాంటి సంఘటనలు నిత్యం పునవృత్తం అవుతున్న అధికారులు పెద్దగా పట్టించుకోకపోవటంతో ప్రభుత్వ పాఠశాలలు గాడి తప్పుతున్నాయి అనడానికి ఇదే ఉదాహరణ.

ఆసరా.. నిరుపేదలకు బరోసా

- మున్సిపల్ కౌన్సిలర్ ప్రవీణ్‌గౌడ్

ఆసరా గుర్తింపు కార్డును అందిస్తున్న కౌన్సిలర్ ప్రవీణ్‌గౌడ్.

తాండూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అందిస్తున్న ఆసరా పథకం నిరుపేదలకు ఎంతో బరోసా కల్పిస్తుందని మున్సిపల్ కౌన్సిలర్ ప్రవీణ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 33వ వార్డులో కౌన్సిలర్ ప్రవీణ్‌గౌడ్ నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ గుర్తింపు కార్డులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, దయాలిసిస్ బాధితలకు ఆసరా పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. తాజాగా ఫించన్ అర్హత వయ స్సు ను 65ఏండ్ల నుండి 57 ఏండ్లకు తగ్గించి నిరుపేదల జీవితా లకు బరోసా కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ ఉమాదేవి, అంగన్‌వాడి టీచర్ రాజేశ్వరీ, వార్డు యువకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంతో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

కొడంగల్ రూరల్, సెప్టెంబరు, 13 ప్రభాతవార్త; మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంతో ఇళ్లలోకి వర్షపు నీరు చేరిందని కాలనీవాసులు లబోదిబోమంటున్నారు. మున్సిపాలిటి పరిధిలోని 2వ వార్డులో ఇళ్లలోని మురుగునీరు వెళ్లేందుకు రోడ్డు మధ్యలో తవ్వి వారం రోజులైనా పనులు చేపట్టకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి రోడ్డు మధ్యలో తవ్వి అలాగే వదిలేయడంతో నీరు నిలిచి ఇళ్లలోకి చేరింది. దీంతో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జేసీబీ సహాయంతో మరమ్మతులు చేపట్టారు. ఈ విషయంపై కౌన్సిలర్‌తో వివరణ కోరగా ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు వివరించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కాలనీవాసుల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

2వ వార్డులో డ్రైనేజీ కోసం రోడ్డు మధ్యలో తవ్వి వదిలేసిన దృశ్యం

బిసి కాలనీ సమస్యలు పరిష్కరించండి

మున్సిపాలిటీ పాలకవర్గంతో మొర పెట్టుకుంటున్న బిసి కాలనీవాసులు

ఆమనగల్లు, సెప్టెంబర్13, ప్రభాతవార్త:
ఆమగనల్లు పట్టణంలోని బిసి కాలనీలో నెలకొన్న సమస్యలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు వాపోయారు. విచ్చల విడిగా పందులు, శునకాల సంచారం, పేరుకుపోయిన మురుగుకాల్వలు, అపరిశుభ్రంగా వీధులతో నిత్యం ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాలనీవాసి కాసోజు విష్ణు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కాలనీకి చెందిన మహిళలు, పురుషులు, యువకులు పెద్ద సంఖ్యలో మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో ఆంధోళన చేపట్టారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈసంధర్భంగా విష్ణు మాట్లాడుతూ బిసి కాలనీ సమస్యలతో సతమతమవుతుందని, అనేక సమస్యలు ప్రజలతో చెలగాట మాడుతున్నాయన్నారు. సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు మరింత ఉత్పన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాలనీలో పందుల సంచారం అధికంగా ఉందని, పారిశుద్ధ్య లోపం ప్రజల అనారోగ్యానికి దారి తీస్తుందన్నారు. ఏళ్ళ తరబడిగా పేరుకుపోయిన చెత్తచెదారంతో మురుగుకాల్వలు కంపు కొడుతూ దుర్వాసన వెదజల్లుతుందన్నారు. పాలకవర్గం, అధికారులు పట్టించుకుని బిసి కాలనీలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని విష్ణు కోరారు. ఈమేరకు చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీను, అంజి, యాదయ్య, వసంత, మాలన్, ప్రభావతి, సిహెచ్ మహేశ్, శ్రీను, నిర్మళ, భారతమ్మ, సాలమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ బండారం బయట పడుతుందనే ఈటల సస్పెన్షన్

షాద్‌నగర్ ముఖ్యకూడలీలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న బీజేపీ నాయకులు.

- బిజెపి నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి
- బిజెపి ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం.

షాద్‌నగర్, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త) :
అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ బండారం బయట పడుతుందనే భాయంతోనే బీజేపీ జాతీయ కార్వర్గ సభ్యుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేశారని బీజేపీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. ఈటల రాజేందర్‌ను అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ చేయడం అమానుషమని, అందుకు నిరసనగా మంగళవారం షాద్‌నగర్ ముఖ్యకూడలీలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... స్పీకర్ టీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తుండటంతోనే ఈటల రాజేందర్ అలా మాట్లాడారని, అందులో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. నిండు సభలో సీఎం కేసీఆర్ ప్రధాని నరేంద్ర మోడీని ఫాసిస్ట్ అనలేదా...? ప్రధాని అంతటి స్థాయిగల వ్యక్తిని ఫాసిస్ట్ అంటే తప్పుగా అనిపించలేదా...? దానిపై స్పీకర్ ఎందుకు స్పందించలేదు..? ప్రధానిని ఫాసిస్ట్ అంటే తప్పుగా అనిపించప్పుడు ఈటల స్పీకర్‌ను మరమనిషి అంటే తప్పు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. కేవలం కేంద్ర ప్రభుత్వాన్ని దూషించటానికే టీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లుగా ఉందని, ప్రతి విషయంలోనే కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టటానికే అన్నట్లుగా చేస్తున్నారని, కేంద్రంపై చేసే విమర్శలకు బీజేపీ ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వటానికి యత్నిస్తే కనీసం సభలో మాట్లాడటానికి కూడా అవకాశం ఇవ్వలేదని, టీఆర్ఎస్ పరిపాలన ఇదేనా... అంటూ ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అందెబాబయ్య, శేరి విష్ణువర్ధన్‌రెడ్డి, చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, బీజేవైఎం ఆశోక్, క్యామ మహేష్, శ్రీనివాస్, గజ్జల ప్రవీణ్, జె.నరసింహులు, హరీష్ ముదిరాజ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సింగారం రక్షిత కౌలుదారుల రిలే నిరాహార దీక్ష

యాచారం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
నాలుగు తరాల నుండి సాగు చేస్తున్న రక్షిత కౌలుదారులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని సింగారం గ్రామ రైతులు చేపట్టిన రిలే నిరహార దీక్ష మంగళవారం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భూసాధన కమిటీ ఆధ్వర్యంలో ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ దూస రమేష్, రాములు, కృష్ణ, రాజిరెడ్డి, జంగయ్య తదితరులకు పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు తరాల నుండి సాగు చేస్తున్న రక్షిత కౌలుదారులకు పట్టాలు ఇవ్వకుండా భూ యజమానులు రైతులను మోసం చేసి శిస్తు వసూలు చేయడం, ఓంకారేశ్వర దేవాలయం పేరు పెట్టడం దుర్మార్గమన్నారు. అన్ని రకాలుగా రైతులకు అవకాశం ఉన్నప్పటికీ భూ యజమానుల కుట్ర బుద్ధితో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 1950లో 37ఎ సర్టిఫికెట్ ఇచ్చారని, వెంటనే 38 ఈ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. దీనిపై రెవిన్యూ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి స్పందించి వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో పట్టాలు ఇచ్చేంత వరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, చిత్తరి సంజీవ, యాదయ్య, చెన్నారెడ్డి, గాలయ్య, పర్వతాలు, వీరప్ప, యాదయ్య, రాజిరెడ్డి, నర్సింహా, రవి, జంగయ్య, లక్ష్మమ్మ, సత్తమ్మ, రాములమ్మ, పోషమ్మ, శేఖర్, మైసయ్య, అంజయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రక్షిత కౌలుదారుల రిలే నిరహార దీక్షనుద్దేశించి మాట్లాడుతున్న సర్పంచ్ రమేష్

మహేశ్వరం నియోజకవర్గంలో విషజ్వరాలు...వార్తకు స్పందన

వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

మహేశ్వరం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :
మహేశ్వరం నియోజకవర్గంలో విషజ్వరాలు అనే వార్తకు స్పందించిన జిల్లా వైద్య శాఖ అధికారులు మహేశ్వరం మండలంలోని ఎన్‌డీ తాండ గ్రామపంచాయతీల్లో ప్రత్యేక వైద్యాధికారులు గిరిజన కాలనీలను సందర్శించి విషజ్వరాలకు గురైన ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు,సిబ్బంది పెద్ద మొత్తంలో హాజరై విషజ్వరాలకు గల కారణాలపై అధ్యాయనం చేశారు. గ్రామపంచాయతీల్లో పరిశుభ్రతకు పరిశుభ్రత మురుగు నీరు, దోమలు వంటి వాటిపైన కూడా దృష్టి కేంద్రీకరించారు. పిల్లలు, పెద్దలు ఈ సీజన్‌లో వాతావరణంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు. స్థానికంగా ఆహారం తీసుకోవడం, మందులు వాడడంలో వ్యాధికి గురైన వ్యాధిగ్రస్థులు అప్రమత్తంగా ఉండి వైద్యులను సూచించాలని కోరారు. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రమావత్‌ఉర్మిలరవినాయక్ మాట్లాడుతూ.... వైద్యులు తమ గ్రామపంచాయతీని సందర్శించిన విషయంపై తమకు సమాచారం లేదన్నారు. బుధవారం తాండలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

శ్రీరామ్‌నగర్ గ్రామంలో కంది పంట పరిశీలన

-రసయాణాలతో పిచికారి చేయాలి : శాస్త్రవేతలు

మొయినాబాద్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ తాండూర్ ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో మొయినాబాద్ మండలంలోని శ్రీరామ్‌నగర్ గ్రామంలో క్షేత్ర సందర్శన చేయడం జరిగింది, గ్రామంలోని నేరుగా కోంత మంది రైతుల పంట పోలాల వద్దకు వెళ్లి వివిధ పంటలను పరిశీలించారు. కంది పంటను శాస్త్రవేతు పరిశీలించి ఆకుల చుట్టు పురుగు ఉన్నట్లు గుర్తించారు, వెంటనే వారు కంది మొక్కచుట్టు ఉన్న కొనలను తెంపవల్సిందిగా సూచించారు.లేదా పురుగు వద్భతి ఎక్కువగా ఉన్నపుడు క్లోరోపైల్ పాస్ 2 ఎమ్ఎల్‌ను పచికారి చేయాల్సిందిగా రైతులకు సూచించారు, అదేవిధంగా అక్కడక్కడ సూక్ష్మ పోషకాల లోపం కనబడుతున్నదని అతోనెక్స్ లేదా ఫార్ములా 4ని పిచికారి చేయాలని సూచించారు. అధిక వర్షాల కారణంగా పత్తి, కందులు అధిక నష్టం వాటిల్లిందని పత్తిలో తామర పురుగులను గమణించారు, ఆకుపచ్చ తెగుల్లలను గుర్తించారు. తెగుల్ల నివారణకు వెంటనే విప్రోనిల్ 2 ఎం.ఎల్ లేదా ప్లోనిక్ అమైడ్ 0.3 గ్రాముల పిచికారి చేయాల్సిందిగా సూచించారు, ఆకుపచ్చ తెగులుకు 1 గ్రాము కార్బెండ్‌జంపోడిని లీటరు నీటిని కలిపి చిచకారిచేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ శాస్త్రవేత డా.ప్రవీణ్ కుమార్, ఎడిఎ రమదేవి, మండల వ్యవసాయ అధికారిణి రాగమ్మ, గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎఈవో కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు,

గణేష్ లడ్డు దక్కించుకున్న మాజీ ఉప సర్పంచ్

-వేలం పాటలో రూ.51116లకు సొంతం

నందిగామ సెప్టెంబర్13,ప్రభాతవార్త : నందిగామ మండలంలో గణేష్ నవరాత్రి వేడుకలు నిమజ్జన సంబరాలు అంబరాన్నంటాయి.రంగాపూర్ గ్రామంలో పదకొండు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుని నిమజ్జనంలో భాగంగా లడ్డూ వేలం పాట నిర్వహించారు.పోటా పోటిగా సాగిన వేలం పాటలో రంగాపూర్ మాజీ ఉప సర్పంచ్ తోట మహేందర్ రూ51116లకు లడ్డు సొంతం చేసుకున్నారు.గణేష్‌లడ్డూ తమకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని తోట మహేందర్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

వేలం పాటలో లడ్డు దక్కించుకున్న మాజీ ఉప సర్పంచ్ కుటుంబీకులు

భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధనంజయ్‌గౌడ్ ఎన్నిక

శామీర్‌పేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త
భారతీయ మజ్దూర్ సంఘం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.ధనంజయ్‌గౌడ్ ఎన్నికయ్యారు. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడకు చెందిన బిఎంఎస్ నాయకులు జి.ధనంజయ్‌గౌడ్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా బిఎంఎస్ నాయకులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రరాజువర్మ, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, సంఘటన కార్యదర్శి రాంమోహన్, జాతీయ నాయకులు ఎ.చెన్నకేశవ, రాష్ట్ర నాయకులు ఎ.రాము, రవిశంకర్, జయేందర్‌లు పాల్గొని జిల్లా నూతన కమిటీని ప్రకటించినట్లు జి.ధనంజయ్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా బిఎంఎస్ నూతన కార్యదర్శి జి.ధనంజయ్‌గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తానన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు సహకరించిన అందరికి దన్యవాదాలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులుగా ఎ.మల్లేశ్, ఇతర కార్యవర్గంగ జెవివై బాలేశ్, నర్సింగ్‌రావు, ఉమామహేశ్వర్, రంగనాథ్, రవీందర్, బాలకృష్ణ, రాజేశ్‌గౌడ్, దశరథ, భాగ్యశ్రీ, శ్రీనాథ్‌రెడ్డి, శ్రీనివాస్, అంజనేయులు, వేణు, నాగేశ్, గోవిందలను నియమించారన్నారు.

జిల్లా బిఎంఎస్ జిల్లా కమిటీ కార్యవర్గం ఎన్నికలో పాల్గొన్న బిఎంఎస్ నాయకులు,జగ్గంగూడకు చెందిన జి.ధనంజయ్‌గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగ ఎన్నికైన దృశ్యం

ఎంపిడిఓ కార్యాలయ అటెండర్ రాములు గుండెపోటుతో మృతి

-సంతాపం వ్యక్తం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

శామీర్‌పేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త
శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ పంజగారి రాములు గుండెపోటుతో మంగళవారం ఉదయం మృతిచెందారు. గత మూడు రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నాడు. అయితే మంగళవారం ఉదయం ఆయనకు గుండెపోటు రావటంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. ఆయన 30ఏళ్ల సర్వీస్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని హైదరాబాద్‌లోని ఇఇ ఆఫీస్‌లో 20ఏళ్లకుపైగా పనిచేసినట్లు, ఆ తరువాత శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో 2012నుంచి అటెండర్‌గా పంజారి రాములు విధులు నిర్వహిస్తున్నారు. అందరితో కలిసిమెలసి ఉండి అందరి మనసును ఆకట్టుకున్న వ్యక్తిగా గుర్తింపును పొందారు. అటెండర్ రాములు మృతి పట్ల పలువురు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంపిడిఓ జి.వాణి, సూపరిండెంట్ సంపత్‌లు ఆయన నివాసంకు వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగ నివాళులు అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపిటిసిలు కె.అశోక్, అశోక్‌రెడ్డి, ఎ.ఇందిర, ఎస్.ఇందిర, డి.సాయిబాబు,మౌనిక, పలువురు కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది దేవి, బాల్‌రాజ్, యాదమ్మ, రాజమణి పలువురు ఉన్నారు.

ఓటరు కార్డును ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసుకోవాలి

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశం

మేడ్చల్, సెప్టెంబర్ 13. ప్రభాతవార్త ః
మున్సిపాలిటి పరిధిలోని ప్రజల ఓటరు కార్డుకుఆధార్‌కార్డుకు అనుసందానం చేయాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములుఅన్నారు. ఓటరు కార్డుకు ఆధార్‌కార్డు అనుసందానం చేయుట కార్యక్రమంపై గుండ్లపోచంపల్లిమున్సిపల్ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటరు కార్డును ఆధార్‌తో అనుసందానం చేసుకోవాలని,అందుకు తమ సిబ్బందికి, నిర్వహకులకు వివరాలు అందించి సహకరించాలని కోరాడు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, సిబ్బంది, బీఎల్ఓటు, ఆర్పీ, అంగన్‌వాడిటీచర్లు తదితరులు పాల్గొన్నారు.
గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త అయిన శ్రీనివాస్ రెడ్డి ఈ సమావేశంలో ఏ హోదాతో పాల్గొన్నారని అదే గ్రామానికి చెందిన బిజెపి కౌన్సిలర్ సరస్వతి భర్త మేడ్చల్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మోహన్ రెడ్డి ఆరోపించారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ...మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త పెత్తనం చెలయిస్తూ సమావేశంలో నేరుగా పాల్గొనడం సరికాదని విమర్శించారు.

శోభాయమానంగా లంబోదరుడి శోభాయాత్ర

నిమాజ్జన వేడుకల్లో పాల్గొన్న పోలీస్ అధికారులు

కొత్తూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :
నవరాత్రి పూజలందుకుని పసందైన ఫలహారాలు అరగించిన బొజ్జ గణపయ్య భక్తులకు ఆశీర్వచనం అందజేసి తిరిగి కైలాసగిరి బాట పట్టారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ కాలనీలో ఆల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జనం కన్నులపండుగ శోభయాత్ర నిర్వహించారు, ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇన్స్పెక్టర్ బాల్‌రాజ్, రూరల్ సీఐ సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు అత్యంత వైభవంగా పూజలు నిర్వహించుకున్న వినాయకుడు యొక్క లడ్డూను రూ.20,500లకు కొత్తూర్‌కు చెందిన కొండారెడ్డి సాగర్ కైవసం చేసుకున్నారు. అనంతరం కాలనీలోని చిన్న పెద్ద మహిళలు అందరూ ఆనందత్వహాలతో సంతోషంగా నృత్యాలు చేస్తూ ఘనంగా శోభయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో శివచారి, నరేష్‌గౌడ్, అర్జునయ్యగౌడ్, లక్ష్మయ్య, విష్ణు, బేగ్,సురేష్, యూత్ సభ్యులు మధుసూదన్‌గౌడ్, కొండారెడ్డి సుమాన్, పృథ్వీగౌడ్,శ్రీను, దీపక్, వంశీగౌడ్, ప్రవీణ్, శివ, సంపత్, సాయి, హనీ, నందు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

స్థానికులకే తొలి ప్రాధాన్యత

-జిల్లా నాయిబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు

శామీర్‌పేటలో తూంకుంట మున్సిపాల్టీ నాయిబ్రాహ్మణ సంఘంను ఎన్నుకున్న కమిటీ నాయకులు, సభ్యులు

శామీర్‌పేట, సెప్టెంబరు 13, ప్రభాతవార్త
స్థానికులకే సెలూన్‌షాపుల ఏర్పాటుకు తొలి ప్రాధాన్యత ఇస్తామని మేడ్చల్ జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చిటుకుల సత్యంనాయి తెలిపారు. మంగళవారం శామీర్‌పేటలో సత్యనాయి అధ్యక్షతన తూంకుంట మున్సిపాల్టీ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ కొత్తగా సెలూన్‌షాపులు పెట్టాలనుకున్న వారు స్థానిక, మండల,జిల్లా కమిటీ అనుమతి తీసుకోవాలన్నారు. ఇతరు కులాల వారు సెలూన్‌షాపులు పెట్టాలనుకుంటే జిల్లా కమిటీ అనుమతి పొందాలన్నారు. ప్రతి షాపు మధ్య 300 అడుగుల దూరం తప్పనిసరిగా ఉండాలన్నారు. తూంకుంట మున్సిపాల్టీ నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా రమేశ్‌నాయి, గౌరవఅధ్యక్షులుగా ఉద్దెమర్రి కృష్ణనాయి, ప్రధాన కార్యదర్శిగా అంజనేయులు, కోశాధికారిగ రాజులను ఏకగ్రీవంగ ఎన్నుకోవటం జరిగినట్లు, మరి కొందరిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఎమ్మెల్యే ఈటల సస్పెషన్‌ను ఖండించిన బిజెపి నాయకులు

శామీర్‌పేట ఓఆర్ఆర్